: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 24 | 11-03-2024 | పుటలు : 4


# నన్నయలో రూ.37.78 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించిన వీసీ

**రాజమహేంద్రవరం క్యాంపస్ లో రూ.30.28 కోట్ల భవన నిర్మాణ పనుల పునరుద్ధరణకు పూజలు**

**కాకినాడ క్యాంపస్ లో రూ.7.5 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన వీసీ**

**వీసీ పద్మరాజు కృషిని ప్రశంసిస్తున్న విశ్వవిద్యాలయ అధికారులు**



**06.03.24 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం చరిత్రలో ఇది సువర్ణ అధ్యాయమని, రాజమహేంద్రవరం కాకినాడ ప్రాంగణాలలో రూ. 37.78 కోట్లతో అభివృద్ధి పనులకు పూజాకార్యక్రమాలు నిర్వహించామని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. బుధవారం ఉదయం కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లోని రూ.3 కోట్లతో రోడ్ల నిర్మాణానికి, రూ. 4.5 కోట్లతో నూతన మహిళా వసతి గృహ నిర్మాణానికి భూమిపూజలు నిర్వహించారు. అలాగే రాజమహేంద్రవరం క్యాంపస్ లో చాలా కాలంగా నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను రూ.30.28 కోట్లతో పున:ప్రారంభించడానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మరియు విశ్వవిద్యాలయ అధికారులు హాజరై సంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ క్యాంపస్ లోని రూ.37.78 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని అన్నారు. కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లోని రూ.3 కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నామని, రూ. 4.5 కోట్లతో నూతన మహిళా వసతిగృహం నిర్మిస్తున్నామని చెప్పారు. అలాగే రాజమహేంద్రవరం క్యాంపస్ లోని చాలా కాలంగా నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను పున:ప్రారంభించడానికి పూజలు నిర్వహించామని తెలిపారు. రాజమహేంద్రవరం క్యాంపస్ లో రూ.30.28 కోట్ల పనులు నిర్వహిస్తున్నామన్నారు. భవన పున:నిర్మాణ పనుల వివరాలను తెలియజేస్తూ రూ.20.05 కోట్లతో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ భవనం, రూ.8.25 కోట్లతో ఎగ్జామినేషన్ భవనం, రూ.1.90 కోట్లతో స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ భవన పున:నిర్మాణాలు మరియు రూ.8.3 లక్షలతో పార్కింగ్ షెడ్ నిర్మాణాలు జరుగుతాయన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నిధులతో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎ.పి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి.) వారిచే పున:నిర్మాణ పనులు జరుగుతాయని తెలియజేసారు. పూజలు నిర్వహించి ప్రారంభించిన అన్ని పనులు వేగవంతంగా పూర్తి చేసి అనుకున్న సమయానికి భవనాలు అందించాలని కాంట్రాక్టర్ల లను కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి వీసీ పద్మరాజు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, యూనివర్సిటీ ఇంజనీర్లు డా.కె.నూకరత్నం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.దీప్తి, ఈసీ మెంబర్ గంధం నారాయణరావు, ఎ.పి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఈఈ జయకర్, ఆర్.అండ్.బి డీఈ మధుసుధనరావు, ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.





## ఉపకులపతి ఉవాచ



### నమస్సులు!

రాజమహేంద్రవరం,కాకినాడ ప్రాంగణాలలో 37.78 కోట్లతో అభివృద్ధి పనులకు పూజాకార్యక్రమాలు నిర్వహించుకున్నాం. కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లోని 3 కోట్లతో రోడ్ల నిర్మాణానికి,4.5 కోట్లతో నూతన మహిళా వసతి గృహనిర్మాణానికి భూమిపూజలు నిర్వహించాం.రాజమహేంద్రవరం క్యాంపస్ లో చాలాకాలంగా నిలిచిపోయిన భవననిర్మాణ పనులను 30.28 కోట్లతో పున:ప్రారంభించడానికి పూజలు నిర్వహించాం. 20.05 కోట్లతో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ భవనం, 8.25 కోట్లతో ఎగ్జామినేషన్ భవనం,1.90 కోట్లతో స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ భవన పున:నిర్మాణాలు మరియు రూ.8.3 లక్షలతో పార్కింగ్ షెడ్ నిర్మాణాలు చేస్తున్నాం.విశ్వవిద్యాలయ నిధులతో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎ.పి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి.) వారిచే పున:నిర్మాణ పనులు చేయిస్తున్నాం.అన్ని పనులు వేగవంతంగా పూర్తి చేసి అనుకున్న సమయానికి భవనాలు అందించగలిగితే విద్యార్థులకు మౌలిక సదుపాయాలను అందించిన వారమవుతాం. విశ్వవిద్యాలయాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించటం కోసం జరుగుతున్న కృషిలో అందరి భాగస్వామ్యం,సహకారం అవసరమవుతుందని భావిస్తున్నాను.

ఆచార్య కె.పద్మరాజు

## నన్నయలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**



**08.03.24 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య కె.పద్మరాజు, తూర్పుగోదావరి జిల్లా కోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ

- మిగతా 2లో..



# సంపాదకీయం



## దళితోద్యమ వైతాళికుడు

దళిత జాతి అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం ఇచ్చిన కవి కుసుమ ధర్మన్న. ఆయన నడకలతో గోదావరి తీరం పునీతమైంది. ఆ రోజుల్లో సమాజంలో ఉన్న అడ్డంకులను అధిగమించి వైద్య విద్వాన్ అభ్యసించి వైద్యుడయ్యారు. తన వృత్తినే కాకుండా ప్రవృత్తిని ప్రజలకు అంకితం ఇచ్చారు. విలక్షణ గాత్రంతో ప్రజలను చైతన్యవంతుల్ని చేసి ఉత్తేజపరిచారు. సుందరమైన జీవన మార్గాన్ని చూపించి దిక్సూచిగా నిలిచారు. ఆయన రచనలన్నీ తోటి ప్రజల జీవితాన్ని చక్కదిద్దేందుకు, మెరుగుపరిచేందుకు, ఉత్తేజపరిచేందుకు.ఆయన రచించిన గేయాలు అణగారిన ప్రజల స్వరాలు. ఆయన జీవితం ఒక ఆదర్శం.ఆచరణీయం. పాలకుల కుటిలత్వాన్ని బట్టబయలు చేసిన ధీశాలి. మార్గదర్శకుడు.

అక్షరాలను బూడిద చేసినా ఉద్యమ పోరాటానికి, అక్షరశక్తికి మరణం ఉండదు. కుసుమ ధర్మన్న గారిది తెలుగు సాహితీ లోకంలో ఒక వీరగాథ. ఆయన దళిత చైతన్య భానుడు. మాటలను తూటాలుగా మలచటం తెలిసిన కవి వీరుడు. ఇంటిపేరు చాలా మెత్తనిది. వంట పట్టించుకున్న ఉద్యమం మాత్రం చాలా తీవ్రమైంది.

దళిత రచయితలు తమ స్వీయానుభావాలను నిష్కర్షగా ప్రకటించటం వరకు పరిణమించిన క్రమంలో కుసుమ ధర్మన్న ఏర్పరచిన మార్గం, కృషి భావి రచయితలకు సరైన మార్గాన్ని సుగమం చేసింది కూడా.

“ఆలకింపుమయ్య హరిజనుండ” అనే మకుటంతో సాగిన హరిజన శతకం ఒకనాటి అంటరాని కులాలలో చైతన్యం నింపడానికి రచించిన ఒక చైతన్య సాహితీ మాలిక. హరిజన శతకం పేరుతో రాసిన ఆ పద్యాలన్నీ ఒకరకంగా అంటరాని కులాల పుట్టుక, దోపిడీకి గురవుతున్న తీరు వివిధ పద్ధతుల్లో వివక్ష, కర్తవ్యబోధ వంటి అంశాలన్నీ ఉన్నాయి. ఒకరకంగా చెప్పాలంటే కుసుమ ధర్మ దళితుల కోసం ఆనాడు రచించిన ఉద్యమ మేనిఫెస్టో హరిజన శతకం.

ఇంక మాకొద్దీ నల్ల దొరతనం అంటూ గర్జించిన గేయంలో దళితుల ఆక్రందన, ఆవేదనను వ్యక్తం చేశారు. ఎన్నో ప్రశ్నలను లేవనెత్తారు. కుసుమ ధర్మన్న కవి తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండ్రి వాస్తవ్యులు. **1900** సంవత్సరంలో జన్మించారు. **1921**లో గరిమెళ్ళ సత్యనారాయణ మాకొద్దీ తెల్లదొరతనం అంటూ పాడిన గేయానికి ప్రతిగా మాకొద్దీ నల్ల దొరతనం అంటూ ధర్మన్న రాసిన ఈ గీతం తెలుగు నేలంతా ప్రతిధ్వనించింది. విద్యావంతులైన దళితులనే కాకుండా దళితేతర ప్రజాస్వామిక వాదుల్ని కూడా ఆలోచింపజేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే కుసుమ ధర్మ తొలి తెలుగు ప్రజా వాగ్గేయకారుడు. దళిత ఉద్యమ వైతాళికుడిగా కూడా కొంతమంది ఆయన్ని అభివర్ణించారు. కానీ తెలుగు సాహిత్య చరిత్రలో ఆయన పేరు మనకి పెద్దగా ఎక్కడ కనిపించదు. గొప్ప కవి, సంస్కర్త, పోరాట యోధుడు గురించి ఆయన రచనలన్నీ సాహిత్య సామాజిక కళా సాంస్కృతిక దళిత వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో **2016**లో ధర్మన్న సాహితీ సమాలోచన సందర్భంగా ప్రచురణలోనికి తీసుకొచ్చారు. ప్రజాశక్తి బుక్ హౌస్ ప్రచురించిన ఈ పుస్తకాలన్నీ ప్రస్తుతం అందరికీ అందుబాటులో ఉన్నాయి.

వారి రచనల గురించిన అంశాలన్నిటినీ చర్చించటానికి ఒక జాతీయ సదస్సును నన్నయ విశ్వవిద్యాలయంలో జరపాలను కోవటం కుసుమ ధర్మన్న పేరుని ఆయన కృషిని తెలుగు పాఠకులకు విద్యార్థులకు అందించడానికి జరిగే ప్రయత్నం. చరిత్ర పుటల్లో ఒక ఉద్యమ రూపంగా ఉన్న వ్యక్తులు, వారి సాహిత్యాన్ని పునరాలోచన చేయటం సామాజిక చైతన్యానికి చాలా అవసరం కూడా.

# నన్నయలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు


















(మొదటి పేజీ నుంచి)

సెక్రటరీ కె. ప్రత్యూష కుమారి హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ కూచిపూడి డిప్లమా కోర్సు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు మరియు రంపచోడవరం డిగ్రీ కళాశాల విద్యార్థుల జానపద నృత్య ప్రదర్శన, యోగా, ధింసా నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యూనివర్సిటీ ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా.కె.నూకరత్నం మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ “మహిళల్లో పెట్టుబడి పెట్టండి పురోగతిని వేగవంతం చేయండి” అనే అంశంపై అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, విశ్వవిద్యాలయ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అబ్బాయికి చదువు ఉంటే తనకు మాత్రమే పరిమితం అవుతుందని అమ్మాయికి చదువు చెబితే ఇల్లు అంతటికీ చదువు ఉంటుందని చెప్పారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు ఎక్కువ మంది మహిళలు ఉండటం విశేషమన్నారు. గోదావరి జిల్లాల్లోని మహిళా విద్యార్థులకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యాకేంద్రంగా ఉందని తెలియజేసారు. విశ్వవిద్యాలయంలో ఉన్న చక్కని వాతావరణాన్ని కొనసాగిస్తూ ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. తూర్పుగోదావరి జిల్లా కోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కె. ప్రత్యూష కుమారి మాట్లాడుతూ ఇంటిలోని, ఉద్యోగంలోని, సమాజంలోని పురుషులతో సమానమైన గౌరవం మహిళలకు లభించాలని అన్నారు. మహిళలు ప్రతీ చిన్న విషయానికి ఏడుస్తారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, సున్నితత్వాన్ని వదిలి శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని చెప్పారు. ఆధునిక పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. బాల్యం నుండి అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను చూడాలని, ఏ విధమైన వ్యత్యాసాలు చూపించకూడదని చెప్పారు. ఎన్నో చట్టాలు వచ్చిన వరకట్నం, గృహహింస, అత్యాచారాలు వంటివి సమాజంలో జరుగుతూనే ఉంటున్నాయని తెలిపారు. కాబట్టి విద్యావంతులైన వారు చట్టాలపై పూర్తిగా అవగాహన పెంచుకొని, ఉన్నతంగా జీవించాలని తెలియజేసారు. రాష్ట్రంలోని వివిధ కేసులు ఉదహరిస్తూ మహిళలు తమకు ఉన్న స్వేచ్ఛను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏ విధమైన సమస్యలు వచ్చిన జిల్లా కోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ ని సంప్రదించాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని రాష్ట్రపతి నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి వంటి ప్రముఖులు మహిళలు కావడం గర్వకారణం అని అన్నారు. న్యాయవాది ఉమా మహేశ్వరి మాట్లాడుతూ మహిళా చట్టాలను అవగాహన చేసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డా.పి.విజయనిర్మల మాట్లాడుతూ మహిళా దినోత్సవం యొక్క



ఆవిర్భావం, ఆవశ్యకతను వివరించారు. డా.బి.జగన్మోహనరెడ్డి అమ్మ గొప్పతనాన్ని తెలియజేస్తూ మహిళలను అందరూ గౌరవించాలని తెలియజేసారు. సర్వ శిక్ష అభియాన్ ఆఫీసర్ సుభాషిణి మాట్లాడుతూ జిల్లాలోని ఓటింగ్ పర్సంటేజ్ పెంచాలనే ఉద్దేశంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విద్యార్థులంతా ఓటు హక్కును పొంది, ఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరచిన మహిళలకు సర్టిఫికెట్లను, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఫస్ట్ ఉమెన్ ప్రమీలరాణి పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా.కె.నూకరత్నం, న్యాయవాది ఉమామహేశ్వరి, ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.విజయకుమారి, స్పానిష్ అధ్యాపకురాలు శివాని, ఉమెన్స్ సెల్ కన్వీనర్ డా.కె.దీప్తి, డా.టి.హైమవతి, రంపచోడవరం ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్, డా.వి.మల్లిప్రియ, కె. గీతా లక్ష్మి, డా.సుజాత, డా.కె.రాజరాజేశ్వరి దేవి, డా.సుజాత, డా జె రాజా మణి, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పానిష్ అధ్యాపకురాలిగా శివాని



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఎంబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ లో ఫారన్ లాంగ్వేజ్ కోర్సు స్పానిష్ ను బోధించడానికి దివ్యాంగురాలైన శివాని ని నియమిస్తూ వీసీ ఆచార్య కె.పద్మరాజు ఉత్తర్వులు అందజేశారు. యూనివర్సిటీలోని వీసీ కార్యలయంలో వీసీ పద్మరాజు చేతుల మీదుగా శివాని ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రపంచమంతా కుగ్రామంగా ఉన్న నేటి ఆధునిక కాలంలో ఎక్కువ మంది మాట్లాడే భాషపై పట్టు సాధించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా సుమారు ఐదు వందల మిలియన్ల మంది ప్రజలు స్పానిష్ భాషను మాట్లాడుతున్నారని తెలియజేసారు. ఈ నేపథ్యంలో ఎంబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ విభాగంలో ఫారన్ లాంగ్వేజ్ లో స్పానిష్ లాంగ్వేజ్ కోర్సును ఏర్పాటు చేసామని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్పానిష్ బోధించడానికి దివ్యాంగురాలైన మహిళా అధ్యాపకురులు శివాని ని నియమించామని చెప్పారు. త్వరలో స్పానిష్ సర్టిఫికెట్ కోర్సు రూపంలో అందరికీ అందుబాటులోనికి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఆచార్య కె.వి.రావు, డా.ఎన్.ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ క్యాంపస్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం ఎస్ ఎన్ క్యాంపస్ కాకినాడ నందు నూతన మహిళా వసతిగృహం మరియు క్యాంపస్ అంతర్గత రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె పద్మరాజు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి సుధాకర్ మరియు ఆర్కిటెక్చర్ బాదం సుందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మల్లాడి సత్య లింగ నాయకర్ ఆశయాలతో ఏర్పడిన విద్యాలయం కి ప్రస్తుతం ఉన్న మహిళా వసతగృహంతో పాటు ఎక్కువ మంది మహిళలు ఉన్నత చదువులు అభ్యసించాలనే ఉద్దేశంతో ఆధునిక హంగులతో 200 మించి విద్యార్థులకు వసతి కల్పించే విధంగా ఈ యొక్క వసతిగృహం నిర్మిస్తున్నామన్నారు. రానున్న రోజులలో ఈ క్యాంపస్ మరిన్ని మంచి సౌకర్యాలు కల్పించడం కోసం వారి సహకారం తో పాటు యూనివర్సిటీ సహకారం ఉంటుందని ఈ యొక్క సౌకర్యాలు ఉపయోగించుకుని విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలు అధి రోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ ప్రశాంతి శ్రీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ డాక్టర్ కె నూక రత్నం, ఎం వసంత లక్ష్మి, కాంట్రాక్టర్ సుబ్రహ్మణ్యం అసిస్టెంట్ ఇంజనీర్ దీప్తి తదితర విభాగాతిపతులు ఆధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# జానపద కళలను రక్షించుకోవాలి



వంగూరి ఫౌండేషన్ (అమెరికా)కాకినాడలో నిర్వహించిన అఖిల భారతీయ తెలుగు సదస్సులో ఉపన్యా సకునిగా పాల్గొని "జానపద కళలు ు పరిరక్షణ"పై సందేశమిస్తున్న నన్నయ విశ్వవిద్యాలయ తెలుగు సహాయాచార్య డా.తరపట్ల సత్యనారాయణ.

# ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ విజయవంతం




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, యూనివర్సిటి కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 స్పెషల్ క్యాంప్ విజయవంతంగా పూర్తయింది. చివరి రోజు అవేర్నెస్ ప్రోగ్రాం గర్ల్స్ హైజీన గురించి డోర్ టో డోర్ ప్రోగ్రాం చేశారు. ముగింపు సమావేశంలో ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య వై. శ్రీనివాసరావు, కల్నల్ సత్యనారాయణ, సచివాలయం సెక్రెటరీ రమేష్, గైట్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ షకీనా హాజరై ఉపన్యసించారు. ఈ స్పెషల్ క్యాంప్ కు సహాయం చేసిన ప్రతిఒక్కరికీ పిఓ డా.ఎన్. రాజ్యలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు.

# సేవకు సమున్నత వేదిక.. డా.సుధామూర్తి



ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మాజీ చైర్‌పర్సన్ సుధామూర్తి(73)ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యసభకు నామినేట్ చేశారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ శుక్రవారం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'సామాజిక, విద్యారంగంలో, దాతృత్వంలో సుధామూర్తి సేవలు స్ఫూర్తిదాయకం. పెద్దల సభలో ఆమె ఉనికి నారీశక్తికి తిరుగులేని నిదర్శనం.ఆమె పదవీకాలం ఫలప్రదమవ్వాలి' అని ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున సుధామూర్తిని రాజ్యసభకు ఎంపిక చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. 2006లో పద్మశ్రీ అవార్డు అందుకున్న ఆమెకు గత ఏడాది పద్మభూషణ్ పురస్కారం లభించింది. 2024 జనవరిలో జరిగిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఆమెకు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.నిరాడంబర సేవా మూర్తి సుధామూర్తికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయటం విశ్వవిద్యాలయ సమున్నత ఆలోచనకు నిదర్శనం. ఈ సందర్భంగా డాక్టర్ సుధామూర్తికి శుభాకాంక్షలు!!

- నన్నయవాణి

# జేఎన్టీయూ-జివి వర్క్‌షాప్‌కు హాజరైన నన్నయ విద్యార్థులు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ కళాశాల లో ఇంజనీరింగ్ (ECE) విభాగానికి చెందిన విద్యార్థులు- గురజాడ విజయనగరంలోని జవహర్లాల్ నెహ్రూ టెక్నికల్ విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ-జివి)లో నిర్వహించిన VLSI వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ వర్క్షాప్ "ఎక్సెంట్రా 2k24" ఈవెంట్లో భాగంగా జరిగింది. పాల్గొనేవారికి IIIT బాంబే మరియు IEEE సంస్థలతో సంబంధం ఉన్న పాల్గొనడం ధృవీకరణ పత్రాలను అందించారు. ఇది వారి విద్యాపరమైన మరియు వృత్తిపరమైన ప్రొఫైళ్లకు గణనీయమైన విలువను జోడించింది. ఈ వర్క్ షాప్ విద్యార్థులకు విలువైన అంతర్దృష్టిని మరియు VLSI రంగంలో ప్రత్యక్ష అనుభవాన్ని అందించింది. ఇటువంటి కార్యక్రమాలకు హాజరు కావడం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం మరింత పెరుగుతుందని ప్రిన్సిపాల్ డా. పి వెంకటేశ్వరరావు అన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన ప్రోగ్రాం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా సమితి యూనిట్ 1 మరియు యూనిట్ 2 వారిచే ఓటరు అవగాహన సదస్సుని భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ వారు ఇచ్చిన సూచనలతో విశ్వవిద్యాలయం తరపున ఎన్ఎస్ఎస్ విభాగం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ అధికారులు డా. ఎం శ్రీదేవి డా. కే హరిబాబు ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ లో తమ్మవరం మరియు పెనుమర్తి గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహాయంతో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత అన్ని మరియు దేశాభివృద్ధిలో ఓటు యొక్క ముఖ్య పాత్రని ఆ గ్రామాలలో తిరిగి ప్రజలను చైతన్యం చేశారు. అలాగే వారిచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమం యూనిట్ 1 తమ్మవరం గ్రామం ప్రెసిడెంట్ గొల్లపల్లి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించగా యూనిట్ రెండు పెరుమర్తి గ్రామం ప్రెసిడెంట్ పెంకె ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రజల్లో ఓటు హక్కు యొక్క చైతన్యాన్ని వారి సందేహాలను నివృత్తి చేశారు.

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య కె.పద్మరాజును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖులు




పి.పి.రాజు, మేనేజింగ్ పార్ట్నర్, పి పి రాజు ఇంజనీర్స్ అండ్ కాంట్రాక్టర్స్



ఉమ్మడి గోదావరి జిల్లాల డీఈవోలు మరియు సర్వ శిక్ష అభియాన్ అధికారులు



రమణమూర్తి, వికాస కాకినాడ

# కాకినాడ క్యాంపస్‌లో ఉమెన్స్‌డే




ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు రాధా మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నారీ పురస్కార్ అవార్డు గ్రహీత, గిరిజన తెగలకు సంబంధించిన అనేక లిపి పరమైన అంశాలపై అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రొఫెసర్ ఎస్. ప్రసన్నశ్రీ ముఖ్యఅతిథిగా క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.ప్రశాంతిశ్రీ విశిష్ట అతిథిగా, శ్యామ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శైలజ శ్యామ్ మరియు లక్ష్మీ డెంటల్ అధినేత డాక్టర్ ప్రవళిక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్రసన్న శ్రీ మాట్లాడుతూ "ప్రస్తుత సమాజంలో మహిళలు పురుషులకు సమానంగా అవకాశాలను చేజిక్కించుకున్నప్పటికీ ఇంకా కొన్ని విషయాలలో అభివృద్ధి చెందాల్సి ఉంది స్త్రీలు ఎప్పుడు వారి కుటుంబాలనే కాకుండా సమాజ అభివృద్ధిని కూడా కాంక్షించే వారుగా అట్టివారు సరైన విధంగా ఆలోచిస్తే మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు అని, స్త్రీలు పురుషులతో పోటీపడుతూనే వారి యొక్క సహకారంతో మరింత ముందుకు వెళుతున్నప్పటికీ, ఒక సమాజాన్ని కుటుంబ స్థాయి నుండి సక్రమమైన పద్ధతిలో నడిపించే ఒక ముఖ్యమైన పాత్ర వహిస్తారని" పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ మహిళ ఉద్యోగులు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కాకినాడలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కాకినాడ నందు జాతీయ సేవా సమితి యూనిట్ 1 అధికారి డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరిగే స్పెషల్ క్యాంప్ లో భాగంగా మొదటి రోజున కాకినాడ రూరల్ తమ్మవరం గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ కె హరిబాబు, తమ్మవరం గ్రామం ఉప సర్పంచ్ దొరబాబు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రహదారిని శుభ్రపరిచారు.

## గూడెం ఫార్మసీ ఫేర్వెల్ పార్టీ



ఆదికవి నన్నయ యూనివర్శిటీ క్యాంపస్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ థర్డ్ ఇయర్ విద్యార్థులు తమ సీనియర్‌లకు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గూడెం క్యాంపస్‌లో ఉమెన్స్ డే




ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్యాంపస్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.అశోక్ అధ్యక్షత వహించగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఐక్యూఏసీ డైరెక్టర్ డా. వి.పెర్సిస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్ యొక్క మహిళల్లో పెట్టుబడి పెట్టండి: పురోగతిని వేగవంతం చేయండి పై ఈ సమావేశం దృష్టి సారించింది. డాక్టర్ వి. పెర్సిస్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ విద్య, ఉపాధి మరియు నాయకత్వ పాత్రలకు సమాన అవకాశాలు కల్పించే సమ్మిళిత ప్రదేశాలను సృష్టించడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. మహిళల పురోగతికి ఆటంకం కలిగించే అడ్డంకులు మరియు మూస పద్ధతులను విచ్ఛిన్నం చేయడానికి సమిష్టి చర్య యొక్క ఆవశ్యకతను తెలిపారు. మహిళల విజయాలను గౌరవించడానికి మరియు లింగ సమానత్వం కోసం వాదించే వ్యక్తులను ప్రేరేపించడానికి వివిధ స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు మరియు ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు మరియు అధ్యాపకులు మహిళా హక్కుల గురించి అవగాహన పెంచడం మరియు క్యాంపస్ లో లింగ సున్నితత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా చర్చలు మరియు కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు.

# షుగర్ బోర్డు


ADIKAVI NANNAYA UNIVERSITY
COLLEGE OF SCIENCE & TECHNOLOGY
RAJAMAHENDRAVARAM

SUGAR BOARD

THINK BEFORE YOU DRINK!

| (a) STING 125ml | (b) APPY 125ml | (c) ThumpsUp 125ml | (d) Maaza 150ml | (e) TataGluco+ 180ml | (f) Frooti 125ml | (g) Water |
|---|---|---|---|---|---|---|
| Total Sugars: 17.5grams | 19.8grams | 26grams | 22.2grams | 18.8grams | 19.5grams | ZERO |
| 4 Teaspoons of sugar | 5 Tsp | 7 Tsp | 5 Tsp | 4½Tsp | 5 Tsp | 0 |

CONSUME LESS SUGAR, YOU'RE SWEET ENOUGH ALREADY!

Ajay. Pilli, II M.Sc. Biotechnology (2022-2024)

షుగర్ వాడకాన్ని దానివల్ల వచ్చే పరిణామాన్ని హెచ్చరిస్తున్న ప్రయత్నమిది. చాలా ఎడ్యుకేషన్ క్యాంపెయిన్స్ , పబ్లిక్ ఈవెంట్స్ మరియు షుగర్ బోర్డు ఆరోగ్యం అలాగే ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులు గురించి తెలియజేస్తున్నాయి. దానితోపాటు షుగర్ శాతం ఎంపిక గురించి అవగాహన పెంచుతున్నాయి. ప్రధమంగా, షుగర్ బోర్డు ప్రాసెస్ చేసిన ఆహారం అలాగే బెవరిజ్స్ (పానీయాలు) షుగర్ మూలాన్ని తెలియజేస్తోంది. షుగర్ శాతం అలాగే దానివల్ల ఆరోగ్య సమస్యల సమాచారం వినియోగదారులకు ( కస్టమర్లకు) ఆరోగ్యకరమైన ఆహార ఎంపికల్లో సహాయపడుతుంది. దానితోపాటు షుగర్ బోర్డు , షుగర్ వల్ల ఉన్న అపోహాలు మరియు తప్పు భావనలను ఖండిస్తోంది. మార్కెట్లో అందుబాటులో ఉన్న అన్ని షుగర్లు ఆరోగ్యానికి మంచివి కావు అని తెలియపరుస్తోంది. అలాగే షుగర్ బోర్డు పండ్లు, కూరగాయల్లో ఉండే సహజమైన షుగర్లు అలాగే ప్రాసెస్ ఆహారంలో ఉపయోగించే షుగర్ల మధ్య భేదాన్ని తెలియజేస్తోంది. మొత్తానికి, షుగర్ బోర్డు అనేది షుగర్ వాడకం అలాగే దానివల్ల ఆరోగ్యం కి వచ్చే సమస్యల గురించి అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే ఆరోగ్యానికి ఉపయోగపడే సమాచారాన్ని అందిస్తోంది. ఈ షుగర్ బోర్డు ని ప్రోత్సహిస్తూ స్కూల్స్ మరియు కాలేజీల్లో సాధ్యమైనంత వరకు అవగాహన పెంచాలి. "పిల్లలు ఏం తినాలి అని తెలుసుకునే భారతదేశాన్ని ఊహించుకోండి".

**అది జరిగేలా చేద్దాం!**

**పిల్లి అజయ్**
**ఎంఎస్సీ బయోటెక్నాలజీ, (ఆన్లైన్ సేకరణ)**

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in